తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎదురు దెబ్బలు తగిలినా ఆగని అమెరికా యుద్ధోన్మాదం

ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్ధ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. ఇటీవలి వరకు అమెరికా తొత్తుగా ఉన్న హెూండూరాస్ ఆదివారం దానితో సంబంధాలను తెగతెంపులు చేసుకొని చైనాతో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంది. ఇంతకు ముందున్న ప్రభుత్వం అమెరికా ప్రాపకం కోసం తైవాన్‌ను ఒక దేశంగా గుర్తించింది. ఇప్పుడు అక్కడ వామపక్ష శక్తులు అధికారానికి రావటంతో సీన్ రివర్స్ అయ్యింది. మారుతున్న బలాబలాలకు నిదర్శనంగా 2016 నుంచి ఇప్పటి వరకు తొమ్మిది దేశాలు తైవాన్‌ను వదలి చైనాతో సంబంధాలు పెట్టుకున్నాయి. హెూండూరాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపిన అమెరికా చివరికి చేసేదేమీ లేక మీ నిర్ణయాన్ని గౌరవిస్తామని చెప్పింది. ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్ధ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. రక్షణ సన్నద్ధతను కొనసాగించేందుకు జో బైడెన్ ప్రభుత్వం రికార్డు స్థాయిలో బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. దీనితో ప్రతి విభాగాన్ని సంసిద్ధం గావించవచ్చున్నారు. మొత్తం లక్ష కోట్ల డాలర్లను బైడెన్ సర్కార్ సిద్ధం చేసింది. మిలిటరీ ఎత్తుగడల గురించి కూడా మిలే, ఆస్టిన్ వెల్లడించారు. ఆర్థికంగా దిగజారుడును మిలిటరీ హింసాకాండ ద్వారా పూడ్చుకోవచ్చని అమెరికా భావిస్తున్నది. ఏ దేశంలోనూ లేని విధంగా చైనాలో సంపద, వృద్ధి జరుగుతున్నదని, చైనా సంపద ఎంతగా పెరిగితే అంతగా ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్న భయం అమెరికాకు పట్టుకుంది.సినిమాలు, టీవీ చిత్రాల ద్వారా అమెరికన్లకు ముప్పు ఎలా ఎటువైపు నుంచి వస్తున్నదో చూపటం అక్కడ జరుగుతున్నది. వాటిలో గతంలో రష్యన్లు, ఇతర అమెరికా వ్యతిరేకులను ప్రతినాయకులుగా చూపేవారు. వారి మీద అమెరికన్లలో ద్వేషం పుట్టించేవారు. ఇప్పుడు చైనా, ఇతర దేశాల వారిని కూడా ప్రధానంగా చూపుతున్నారు. దానిలో భాగంగానే ఇటీవల కొన్ని అమెరికా సంస్థలు, పార్లమెంటు లోని రిపబ్లికన్ పార్టీ సభ్యులు కొన్ని ఊహాజనిత యుద్ధ క్రీడలను కంప్యూటర్లలో సృష్టించి జనానికి చూపుతున్నారు. వాటి ప్రకారం 2025 నాటికి తైవాన్ అంశం మీద అమెరికా-చైనా పోరుకు తలపడతాయని, దానిలో చైనా ఓడిపోతుందని చిత్రించారు. ఇది హాలీవుడ్ సినిమా వంటిదే. వాటిలో అమెరికా సిఐఏ గూఢచారులను తెలివిగలవారిగా ఇతర దేశాల వారిని దద్దమ్మలుగా చిత్రిస్తారు. నిజానికి ఇంతవరకు ఏ ఒక్క యుద్ధంలోనూ అమెరికా గెలిచిన ఉదంతం లేదు. అమెరికా రిటైర్డ్ నావీ అధికారి మార్క్ మాంట్‌గోమరీ ఓర్లాండోలో రిపబ్లికన్ ఎంపీలకు చైనాతో పోరు అనే ఒక ఊహా చిత్రాన్ని చూపాడు. దానిలో వేలాది మంది అమెరికన్లు మరణిస్తారని, విమానవాహక నావలను ముంచివేస్తారని చిత్రించాడు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మిలిటరీలో పని చేస్తున్న వారిలో 15 నుంచి 50 మంది లేదా దేశం మొత్తంగా ఐదు నుంచి ఇరవై వేల మంది ఒక వారంలో మరణిస్తారని చూపాడు. దానిలో తైవాన్ రక్షణకు అమెరికా దళాలు చైనా ప్రధాన ప్రాంతంపై ఎలా దాడి చేసేది, దాని నౌకలను ఎలా ముంచేది, మిలిటరీని ఎలా చక్రబంధం చేసేది, వివిధ కోణాల్లో జరిగే పర్యవసానాలను చూపారు. ఇలాంటి వాటిని బూచిగా చూపి అమెరికా తన దుర్మార్గాలకు జనం సమ్మతిని సృష్టించాలని చూస్తున్నది. ఉక్రెయిన్ మాదిరి కాకుండా తైవాన్ ఆక్రమణకు చైనా పూనుకుంటే నేరుగా అమెరికా మిలిటరీని దింపుతారా అన్న ప్రశ్నకు జో బైడెన్ అవును అని సమాధానమిచ్చాడు. ప్రజాబలం, పట్టుదలలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ మిలిటరీ రీత్యా అమెరికాతో 50 సంవత్సరాల నాడు వియత్నాం సరితూగే స్థితిలో లేదు. అయినా బతుకు జీవుడా అంటూ అమెరికా మిలిటరీ ఎలా పారిపోయిందీ ప్రపంచమంతా చూసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిందీ అదే. తాలిబాన్లకు సలాం కొట్టి అమెరికన్లు వెళ్లారు. అలాంటిది చైనాతో ఢకొనగలమని అమెరికన్లను నమ్మించేందుకు అక్కడి యుద్ధోన్మాదులు చూస్తున్నారు. "నూతన యుగంలో తైవాన్ సమస్య, చైనా పునరేకీకరణ" అనే పేరుతో 2022 ఆగస్టు పదవ తేదీన చైనా ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. తైవాన్ తనలో అంతర్భాగమే అని మరోసారి స్పష్టం చేసింది. ఒకే చైనా సూత్రానికి ఐరాస సాధారణ అసెంబ్లీ 2758వ తీర్మానం ద్వారా కల్పించిన చట్టబద్దతపై ఎలాంటి సందేహం లేదని, ప్రపంచమంతటా గుర్తింపు పొందిందని దానిలో పేర్కొన్నారు. శాంతియుతంగా పునరేకీకరణ జరగాలని, తప్పనిసరైతే బలప్రయోగం తప్పదని కూడా స్పష్టం చేశారు. ఒకే దేశం-రెండు వ్యవస్థలనే విధానం కింద తైవాన్‌కు హామీ ఇస్తున్నట్లు తెలిపింది. చైనాపై ఒత్తిడి పెంచే పన్నాగంలో భాగంగానే నేడు ఉక్రెయిన్, రేపు తైవాన్ అన్న ప్రచారాన్ని అమెరికా ప్రారంభించింది. దేనికైనా సిద్ధమేనని చైనా కూడా స్పష్టం చేయదలచుకుంది. తాజాగా మిలిటరీకి అందచేసిన వాటితో సహా విన్యాసాల్లో భూ, సముద్ర, గగన తల అస్త్రాలన్నింటినీ బహిరంగంగానే చూపింది. ఉక్రెయిన్ సంక్షోభం తరువాత చైనా-రష్యా బంధం మరింతగా బలపడిన పూర్వరంగంలో చైనా మీద మరింతగా కేంద్రీకరించాలని అమెరికా గూఢచార సంస్థలు ఒక నిర్ణయానికి వచ్చాయి. దానికి ప్రతిగానే ఇటీవల జిన్‌పింగ్ మాస్కో వెళ్లి పుతిన్‌తో మరింత గట్టిగా బంధానికి తెరతీశాడు. ఏడు దశాబ్దాల నాడున్న చైనాకు నేటి చైనాకు ఏ విధంగానూ పోలికే లేదు. ఇరాన్-సౌదీ ఒప్పందాన్ని కుదిర్చి తన పలుకుబడి ఏమిటో ప్రపంచానికి చాటింది. ఇటీవల డేనియల్ ఎల్స్‌బర్గ్ బయటపెట్టిన పెంటగాన్ పత్రాల్లోని వివరాల ప్రకారం 1958లో తైవాన్ విలీనానికి పూనుకోవాలని మావో నిర్ణయించారని, దాన్ని గ్రహించిన అమెరికా వెంటనే తన సప్తమ నౌకా దళాన్ని దాడికి వీలైన దూరానికి పంపిందని స్పష్టమౌతోంది.

# నయ వంచనకు మారుపేరు కాంగ్రెస్

- నమ్మకానికి నిదర్శనం కేసీఆర్
- మూడవసారి అధికారంలోకి రావడం ఖాయం
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి
- రాజపేట మండలంలో హెూరెత్తిన ప్రచారం
- వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లోభారీ చేరికలు

రాజాపేట, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): నయవంచనకు మారుపేరు కాంగ్రెస్ అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని బసంతాపురం, నేమిలే, బూరుగుపల్లి, పారుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పులతో గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు అభివృద్ధి సంక్షేమ పథకాలే అస్త్రాలుగా గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. పార్టీ మేనిఫెస్టో ప్రజల హృదయాలు ఆనందంతో పొంగుతుంటే ప్రతిపక్షాల గుండెలు జారిపోయి వణుకు పుడుతుందని అన్నారు. కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి బీమా సౌభాగ్య లక్ష్మి వంటి పథకాలు మహిళ కోసం తీసుకువచ్చారని. ఆసరా పింఛన్లు 5వేలకు పెంచి, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచి, రైతుబంధు 16 వేలకు పెంచి మేనిఫెస్టో విడుదల చేశారని అన్నారు. గత ఐదు











సంవత్సరాల క్రితం ఆలేరు నియోజకవర్గంలో ఒక ఓటు బీఆర్ఎస్, ఒక ఓటు కాంగ్రెస్ వేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గానికి 5000 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశారని, కాంగ్రెస్ ఎంపీ ఒక లక్ష రూపాయల అభివృద్ధి పనిచేయలేదని విమర్శించారు. ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగురుతోందని సునీత మహేందర్ రెడ్డి 50 వేల మెజారిటీతో గెలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి,మదర్ డైరీ డైరెక్టర్లు చింతల పూరి వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, అర్కాల గాల్ రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి

యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు వెంకటరెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, రామ్ రెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, జూకంటి బాలస్వామి, వస్పరి విష్ణు, ఎంపీటీసీలు రాపోలు కవితా తిరుపతిరెడ్డి, ఎడ్ల నరేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, కరాటే బాలు, కటికం స్వామి, డొంకెన మహేందర్ గౌడ్, రేగు సిద్ధులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్లా ఉపేందర్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, గుర్రం నరసింహులు, ఠాకూర్ ప్రమోద్ సింగ్, ఎర్ర గోకుల రాజు, బిల్లకూరు రాజు, గజ్జల రాజు, గంధ మల్ల సురేష్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 20 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత సమాజంలో నేటి యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని, మారుతున్న సమాజంలో యువత అలవాట్లు మార్పులు వస్తున్నాయని, శారీరకమైన శ్రమ లేకపోవడంతో తొందరగా అనారోగ్యాల పాలవుతున్నారని, శరీరానికి వ్యాయామ అవసరమని, అందుకొరకు క్రీడల అవసరం ఎంతో ఉంటుందని, క్రీడలతో ఆరోగ్యాన్ని శరీరాన్ని రోగాల బారిన నుండి కాపాడుకోవచ్చని, క్రీడలతో యువకులకు మంచి గుర్తింపు వస్తుందని, క్రీడలలో ఓడిపోతే నిరుత్సాహానికి గురి కావద్దని దాన్ని స్ఫూర్తిగా తీసుకొని, లక్ష్యం సాధించేంతవరకు నిరంతరం శ్రమించాలని అన్నారు. విద్యార్థి దశ



నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, హనుమకొండ జేఏసీ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, వంగల ప్రణయ్, ఎనగంటి రామకృష్ణ, కోల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# జానంపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు కురుమన్న సతీమణి రాములమ్మను పరామర్శ





- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గౌని బుచ్చారెడ్డి

వనపర్తి టౌన్, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): శ్రీ సరోజిని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న శ్రీరంగాపూర్ మండలం, జానంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కురుమన్న సతీమణి రాములమ్మకు ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శాంతన్న, సోప్పరి బీచుపల్లి, శివ ప్రసాద్ గౌడ్, సొప్పరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, అక్టోబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ నేతృత్వం, టిఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్సవంలో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ పండుగలో కనబడుతున్నాయి. బతుకమ్మ అంటే ఒక శక్తి. శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాము. ప్రతిరోజూ మహిళలకు ఒక పండుగ రోజు కావాలి. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. అదేవిధంగా స్వేప్ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు ఓటు హక్కు గురించి అవగాహనా కల్పించడం జరిగింది. మహిళా ఉద్యోగులు వారు వారి ఓటు హక్కును వినియోగించు కోవడమే కాకుండా తమ కుటుంబ సభ్యులు కూడా ఓటు హక్కు వినియోగించేలా చూడాలని తెలిపుతూ ఓటు హక్కు అనేది మన చేతిలో ఉన్న వజ్రాయుధం. కావున ప్రతీ పౌరుడు 18 సం. లు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపు కుంటున్న బతుకమ్మా సంబురాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషానని కలుగ చేసింది. పువ్వులను పూజించే పండుగ మన బతుకమ్మా. ఈ కార్యక్రమనీ విజయవంతం చేసిన మా మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్యదర్శి, జిల్లా మహిళా ఉద్యోగులందరికీ టిఎన్జీఓఎస్ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, ఆర్ డి ఓ కే సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డి డబ్ల్యుఓ ప్రేమలత, టిఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి పోలు రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రావు, కోశాధికారి లాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య కార్యదర్శి మేఘన, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): చింతపల్లి మండలం, వింజమూరు గ్రామంలో కీ.శే మునుకుంట్ల శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పారంబించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాచారం యాది గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, డిసిసి ఉపాధ్యాయులు దొంతం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ రవి నాయక్, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మునుకుంట్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ లతో ఎన్నికల సిబ్బంది కి విధులు కేటాయింపు

- శిక్షణా తరగతులు ఏర్పాటు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): జిల్లాలో కలెక్టర్లతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి విధులు, కేటాయించిన ప్రదేశాలు





సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణా తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు నాంది

**– మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్**

ఆలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు నాంది అవుతాయని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెద్ద కందుకూరు గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సీసా రమేష్ గౌడ్ తో కలిసి ప్రభుత్వం విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి పనులు. సంక్షేమ పథకాలను. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, మచ్చ ముత్యాలు, కందుల మల్లేష్, గుల్లపల్లి నర్సింలు, గుర్రం మహేందర్, సీస వేణు, జుట్టు కృష్ణ, గుర్రం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెరైటీగా ఓటర్ కు అవగాహన కల్పిస్తున్న ఏఓ వాణి




పాలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్యంలో ఓటు కు ఉన్న విలువ ఓటరుకు తెలియాలి తమ ఓటును తప్పక ఉపయోగించుకునేలా అధికార యంత్రాంగం వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. తీరిక లేని జీవితాలు ఓటు వేస్తే మనకు ఏమి వస్తుంది అనే దోరణి, గంటలు గంటలు క్యూ లో నిలబడి ఓటు వేయడం ఇష్టం లేని వారు కొందరు. ఎన్నికల రోజు సెలవు ఎం చక్కా విశ్రాంతి తీసుకుందాం అని మరొకరు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. దీంతో అధికారులకు ఓటరుకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించడం కోసం ఓటర్ ను ఓటు వేసేలా ప్రోత్సహించటం కోసం వివిధ రకాలుగా ప్రచారం చేస్తున్నారు. ఇక కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ వాణి తమదైన శైలిలో ఓటర్ కు అవగాహన కల్పించడం కోసం ఓటు విలువను పెంచే విధంగా ఇంగ్లీష్ పదాలతో కూడిన వడ్ల గింజలను ఉపయోగిస్తూ "నేను ఓటు వేయడానికి రెడీ మరి మీరు రెడీ" అంటూ రాసిన అక్షరాలతో చేసిన బతుకమ్మ ఆకట్టుకుంది. ఏఈఓలు సౌమ్య, ప్రియాంక, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవట్టి మన్యం మృతికి సంతాపం

**– ఆర్థిక సహాయం అందజేత**

**– డాక్టర్ జి చిన్నారెడ్డి**

**ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్**

పెబ్బేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం సుగుర్ గ్రామానికి చెందిన ఎర్రవాటి మన్యం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి వారి పవిత్ర ఆత్మ కు శాంతికి చేకూరాలని ఆకాంక్షించి దాహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ద్వారా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోమాలపల్లి మన్యం, సుగుర్ గ్రామ అధ్యక్షుడు నరసింహ



నాయుడు, తోమలపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం





పాలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల పరిధిలోని గ్రామాలలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో సంధ్యతండా, లాల్సింగ్ తండ, గైగొల్లపల్లి, బోడియతండా ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**– బిర్లా ఐలయ్య సమక్షంలో చేరిన కౌన్సిలర్ సంగు భూపతి**


ఆలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిర్లా ఐలయ్య సమక్షంలో శుక్రవారం ఆలేరు పట్టణానికి చెందిన బిజెపి కౌన్సిలర్ సంగు భూపతి బిర్లా ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భూపతి మాట్లాడుతూ.. బిర్లా ఐలన్న చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఐలన్న గెలుపు కోసం కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్,




మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వర్ రాజ్, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాది కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**– మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం, నందివనపర్తి గ్రామానికి చెందిన 30 మంది యువకులు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రంగారెడ్డి వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించువారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన విషయాన్నీ యువత తెలుసు కున్నది కాబట్టి కాంగ్రెస్ లోకి వలసలు గా వస్తున్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో యువత కు తప్పకుండ న్యాయం చేయడం జరుగుతుందని, కోరుకొని తెచ్చుకున్న తెలంగాణ లో యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎదుళ్ల పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఓబీసి సెల్ చైర్మన్ సుబ్బురు పాండు, మండల పార్టీ ప్రెసిడెంట్ మస్కు నర్సింహా, సీనియర్ నాయకులు, అమృత కేసరి సాగర్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్ కాకుమాను సునీల్, మేతరి దర్శన్, గులాం అక్బర్, మోటే శ్రీశైలం, భిక్షపతి, రామ్ నాథ్ రెడ్డి, మొహమ్మద్ గౌస్, శ్రీశైలం, శ్యామ్ లాల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే





హుజూర్ నగర్, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ పరిధిలో దేవాలయం దగ్గర అతిథిగా ఎమ్మెల్యే ఈ సందర్భంగా ముందుగా గరిడేపల్లి లోని శ్రీ రామాలయం లో మరియు నేరేడుచెర్ల లోని శ్రీ కనకదుర్గమ్మ టెంపుల్ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మరియు నేరేడుచెర్ల పట్టణంలో నూతనంగా నిర్మించ అయ్యప్ప దేవాలయం లో నిర్వహించారు. కొనతం కృష్ణారెడ్డి సంధ్యా దంపతులు అన్నదానం కార్యక్రమంలో భాగంగా స్వయంగా ఎమ్మెల్యే భక్తులు, ప్రజలు అందరికీ భోజనాలు వడ్డించారు. తదనంతరం శ్రీ విజయదుర్గ అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఈ సందర్భంగా హుజుర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కన్న గొప్ప దానం అన్నదానం!.అని అన్నారు. అందరికీ ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు విజయదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద (అన్నదానం) కార్యక్రమంలో పాల్గొన్నారు. మన పండుగలు, సంప్రదాయాలు చాలా గొప్పవి అని వాటిని కాపాడు కోవాలని అన్నారు. ప్రతి ఏటా ప్రతి పండుగ సంధర్భంగా వేలాదిమంది ప్రజలకు, భక్తులకు భోజనాలు పెట్టడం ఆనవాయితీగా కొనసాగుతుంది అన్నారు. ఆకలితో ఉన్నవారికి, నిరుపేదలకు అన్నదానం చేయడం, నిత్యావసర వస్తువులను దానం చేయడం వల్ల పుణ్యం వస్తుందని, ఈరోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం కార్యక్రమం చేస్తున్న కనక దుర్గ ఉత్సవ కమిటీ వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, రాష్ట్రం మరియు నియోజకవర్గము ప్రజలు కనక దుర్గ అమ్మవారి ఆశీస్సులతో, దయ తో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నేరేడుచర్ల గరిడేపల్లి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న దండెం రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 (తీన్మార్ న్యూస్): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండలం, ఇబ్రహీంపట్నం మండలం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లలో వివిధ గ్రామాలలో దుర్గామాత మండపాలను ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి దర్శించుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారి దివ్య ఆశీస్సులతో నియోజకవర్గం అంతా సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచార రథంతో భారీ ర్యాలీగా వెళ్లిన దండెం రాంరెడ్డి కి ఘన స్వాగతం పలికిన మహిళలు, గ్రామాల పెద్దలు, యువకులు, ఇబ్రహీంపట్నం బాగుకై దండెం రాంరెడ్డి వెంటే మేమంటూ శాలువాతో సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో నోముల గ్రామం మాజీ సర్పంచ్ ముత్యమయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పండల రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు కుమార్, హరి గౌడ్, వడ్డేపల్లి భూపాల్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ యాదవ్, సోమ శ్రీకాంత్, రాహుల్ గౌడ్, జగదీష్, ప్రణవ్, సుధీర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు శ్యామ్ రాణా





ముదిరాజ్, సురకంటి రాజశేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, రాయబండి చక్రపాణి, మధుసూదన్ రెడ్డి,సేవాదళ్ చైర్మన్ రాంబాబు, ఉసిగారి మధు, ఉపేందర్, మనీష్ గౌడ్, అమీన్ యువకులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఐకెపి మార్కెట్ ప్రారంభం

**– పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు**



రామన్నపేట, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల కేంద్రంలో ఐకెపి మార్కెట్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. కమిటీ మెంబర్లకు ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, డిఆర్డిఓ నాగిరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై డిఎం గోపి, మండల తహశీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ, అడిషనల్ డిఆర్డిఓ జోజప్ప, డిపిఎం సునీల్ రెడ్డి, ఏపీఎం రాంప్రసాద్,



ఏవో అగ్రికల్చర్, మండల సమాఖ్య అధ్యక్షులు రేణుక, మండల సీసీ, రైతులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 67సార్లు రక్తదానం చేసిన ధ్యానం ప్రవీణ్ కుమార్

వనపర్తి టౌన్, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి కేంద్రంలో ఆర్యవైశ్య ధ్యానం ప్రవీణ్ కుమార్ 67 సార్లు రక్తదానం చేశాడు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ కుతుబుద్దీన్, రెడ్ క్రాస్ రాజేందర్ మరియు బిజెపి వనపర్తి టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ ధ్యానం ప్రవీణ్ కుమార్ 67సార్లు రక్తదానం చేయడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. ఎంతోమందికి రక్తం దానం చేసిన ప్రవీణ్ కుమార్ సంతోషంగా కలకాలం ఉండాలని మరియు వారికి, వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా పూర్తి ఉండగా ఉంటామని వనపర్తి బిజెపి పట్టణ శాఖ హామీ ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు సుమిత్రమ్మ, జిల్లా ఐసి సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, ఆర్యవైశ్య సహాయనిది వైస్ చైర్మన్ కొండూరు మంజుల, వజ్రాల సాయిబాబా, ఎలిశెట్టి వెంకటేష్, కటకం చందు, ఎన్ రాజశేఖర్, ధ్యానం గౌతమ్, వివేక్, టెక్నీషియన్ తిరుపతయ్య, గంధం లక్ష్మి, ఎం లక్ష్మి మరియు ఇతరులు పాల్గొన్నారు.




# ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని అరికట్టాలి:బీఎస్పీ నేత

హైదరాబాద్, అక్టోబర్ 20 (తీన్మార్ న్యూస్): వచ్చే ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీలపై ఎన్నికల కమీషన్ పకడ్బందీగా చర్యలు తీసుకొని అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానంద రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల నిర్వహణ ఇంఛార్జి విజయ్ ఆర్యలు అన్నారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కోనప్పకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని తక్షణమే ఎన్నికల విధులనుంచి బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ఆచరణ కానీ అబద్ధపు హామీలతో మోసపూరిత మేనిఫెస్టోలను ప్రజలేవరు నమ్మవద్దన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# పశు వైద్యుల నిర్లక్ష్యం



**- లక్ష రూపాయల విలువ చేసే గేదె మృతి**

గరిడేపల్లి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, పొనుగోడులో గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో వైద్యులు సకాలంలో లేకపోవడంతో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే గేదె మృతి చెందింది. చరవాణి ద్వారా సమాచారం అందించినప్పటికీ స్పందించకపోవడం వల్లనే గేదె చనిపోయిందని గేదె జోగు సుధాకర్ రెడ్డి యజమాని వాపోయాడు. విదుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన పశు వైద్యులపై చర్యలు తీసుకోవాలని యజమాని మరియు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా మహిళ అధ్యక్షురాలు బాల్ లక్ష్మి జన్మదిన వేడుకలు



రాజాపేట, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల్ లక్ష్మి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు ఆమెను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్లు చింతల పూరి వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, అర్కాల గాల్ రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు వెంకటరెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి, రామ్ రెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, జూకంటి బాలస్వామి, వస్పరి విష్ణు, ఎంపీటీసీలు రాపోలు కవితా తిరుపతిరెడ్డి, ఎడ్ల నరేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, కరాటే బాలు, కటికం స్వామి, డొంకెన మహేందర్ గౌడ్, రేగు సిద్ధులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్లాఉపేందర్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జశ్వంత్, గుర్రం నరసింహులు, ఠాకూర్ ప్రమోద్ సింగ్, ఎర్ర గోకుల రాజు, బిల్లకూరు రాజు, గజ్జల రాజు, గంధమల్ల సురేష్, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయం



**- మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్**

ఆలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): రానున్న ఎన్నికల్లో ఆలేరు గులాబీ జెండా ఎగడం ఖాయమని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంటిక మధు, నాయకులు యాకూబ్, ఐలయ్య, సూర్యనారాయణ, ప్రశాంత్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

## పోషక బియ్యం పంపిణీతో.. అక్రమాలకు అడ్డుకట్ట పడేనా

ధరూరు:తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి పోషకాలు మిళితం చేసిన బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్) పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వులు రావటంతో ఉమ్మడి జిల్లాలో  కోటా కింద బియ్యం సరఫరాకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది.


# బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**- ప్రజాప్రతినిధులు కూడ తప్పని ఇబ్బందులు పార్టీ కండువా కప్పి ఆహ్వానం**

**- మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం**








రామన్నపేట, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో లోకి భారీగా చేరికలు చోటుచేసుకుంటున్నాయి. స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ శుక్రవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండలంలోని వెల్లంకి గ్రామ ఎంపీటీసీ-2 తిమ్మపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామిణి రమేష్, పల్లివాడ గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, వెల్లంకి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నకిరేకంటి స్వప్న రవీందర్, నాయకులు తూటి మురళి, బొడ్డు శంకరయ్య తో పాటు సుమారు 300 మంది కార్యకర్తలు, మండలంలోని సర్నెనిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర నరసింహ, 10వ వార్డ్ సభ్యులు రూపాని మల్లయ్య, గ్రామానికి చెందిన 150 మంది కార్యకర్తలు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# మొదటి విడుత ఈవీఎం ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి విడుత ఈవీఎం ల ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటులో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల కేటాయింపు (ర్యాడామేషన్ ప్రక్రియ) పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. మొదటి విడుత ర్యాండమైజేషన్ కార్యక్రమంలో 25 శాతం అధికంగా బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. భువనగిరి నియోజక వర్గం సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 321 బ్యాలెట్ యూనిట్స్, 321 కంట్రోల్ యూనిట్స్, 359 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని, అలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 386 బ్యాలెట్ యూనిట్స్, 386 కంట్రోల్ యూనిట్స్, 432 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి (జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్) జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి కూర వెంకటేశ్వర్లు, సయ్యద్ ముల్తానిషా బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి నితీష్,  ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఇడిఎం సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు పూర్తి యాక్షన్ ప్లాన్

**- పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు పూర్తి యాక్షన్ ప్లాన్ తో పని చేయాలని జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన వివిధ టీముల నోడల్ అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్లలో కావలసిన స్టేషనరీ మెటిరియల్ సిద్ధం చేసుకోవాలని, వాహనాల కోసం పూర్తి స్థాయి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, వెహికిల్స్ కండిషన్, సిబ్బందిని సమకూర్చాలని, కంప్యూటరైజేషన్ సైబర్ సెక్యూరిటీ సంబంధించి ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ అప్లికేషన్స్, పిపిటి లపై పూర్తి సమాచారంతో సిద్ధం కావాలని, స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటు వేసే విధానం, ఓటరు చైతన్యంపై కళాశాలల విద్యార్థులతో ర్యాలీలు, కార్యక్రమాలు చేపట్టాలని, యువత పెద్ద ఎత్తున ఓటింగులో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించాలని, డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ లో భాగంగా స్ట్రాంగ్ రూముల భద్రత, వల్నరబుల్ మ్యాపింగ్, నిబంధనలను అతిక్రమించకుండా చూడడం, సి విజిల్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం చేయాలని తెలిపారు. దివ్యాంగులు, 80 సం.ల పైన వయస్సు వారికి పోస్టల్ బ్యాలెట్ అందేలా పోస్టల్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, అందుకోసం యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, మీడియాలో పెయిడ్ న్యూస్, అభ్యంతరకర వార్తలను పరిశీలించాలని, ఫేస్బుక్, ట్విట్టర్ ఇతర సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేపట్టాలని, ఎలక్టోరల్ జాబితాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటరు హెల్ప్ లైన్ రిజిష్టర్స్ సరిగా నిర్వహించాలని, ఫిర్యాదులు పెండింగులో వుండవద్దని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో వీల్ ఛైర్స్, వాలంటీర్లను సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో వైద్య శిబిరాలు, పూర్తి స్టాక్ మందులతో, ఫస్ట్ ఎయిడ్ కిట్సుతో సిద్ధం కావాలని నోడల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, ఎసిపిలు శివరాంరెడ్డి, వెంకటరెడ్డి, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ మేనిఫెస్టో ఇంటింటి ప్రచారం



**- కారు గుర్తుకు ఓటేద్దాం, నిరంజన్ రెడ్డిని గెలిపిద్దాం**

వనపర్తి టౌన్, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వనపర్తి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరక పెబ్బేరు మున్సిపాలిటీ 5 మరియు 6వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాల లోపు వనపర్తిని అనేక విధాలుగా అభివృద్ధి చేశారని, ఈసారి కూడా నిరంజన్ రెడ్డికి ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం



ఆలేరు, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యనుభారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, మండల ప్రధాన కార్యదర్శి దూసరిమురళీధర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో తో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్, యూత్ అధ్యక్షులు చెక్కిళ్ళ ప్రశాంత్ గౌడ్, ఆలేరు యూత్ ఉపాధ్యక్షులు శివ నాయక్, సీనియర్ నాయకులు ఎసిరెడ్డి మల్లారెడ్డి, మల్లేష్, చంద్రశేఖర్, బిక్షపతి, రాజు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వివోఏ తొలగింపు

**- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

పోచంపల్లి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): మండలంలోని జూలూరు గ్రామంలో గ్రామ సంఘ వివోఏ గా పని చేస్తున్న కేతం స్వరూప భర్త పోచయ్య ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నదనే ఆరోపణ వచ్చినందున జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నిర్వహించిన విచారణలో నిరూపితమైనందున ఎన్నికల నియమావళి ప్రకారము, జీఓ నెం 58 ప్రకారం చట్ట విరుద్ధం అయినందున స్వరూపను గ్రామ సంఘం తీర్మాణం చేసి విధుల నుండి తొలగించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి కూలి పెంపుతో ప్రయోజనం

కొత్తగూడెం : కేంద్రం ప్రభుత్వం ఉపాధిహామీ కూలీ వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 22 మండలాల్లో 2.2 లక్షల జాబ్‌కార్డుదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలో 4.58 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. యాక్టివ్ జాబ్‌కార్డులు 1.35 లక్షలు ఉండగా, యాక్టివ్ కూలీలు 2.33 లక్షలు ఉన్నారు. పెంచిన వేతనం  1 నుంచి అమల్లోకి రానుండటంతో ఉపాధి కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది  1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఉపాధి కూలీలకు 56 లక్షల పనిదినాలు కల్పించనున్నారు. గతేడాది 2022-23లో 65లక్షల పనిదినాలు కల్పించారు. సుమారు 9 లక్షల పనిదినాలు కోత ఏర్పడింది. మార్చి 14 నాటికి నూరుశాతం లక్ష్యాన్ని అందుకొని ముందంజలో ఉన్నా ఉపాధి కూలీలకు పనిదినాలను కుదించటం విశేషం



# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

- రామన్నపేట ఐకెపి మార్కెట్ ప్రారంభం
- రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు
- కొనుగోలు కేంద్రాల అధికారులకు సూచన









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్ల పకడ్బందీగా నిర్వహించాలని, రామన్నపేట ఐకెపి మార్కెట్ ప్రారంభం సందర్భంగా రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు కొనుగోలు కేంద్రాల అధికారులకు సూచించారు. శుక్రవారంఆయన రామన్నపేట మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, గన్నీ బ్యాగుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణాధికారులు ధాన్యం నాణ్యత, తేమ శాతంపై వివరించాలని, కేంద్రాలలో టెంట్, మంచినీటి వసతి, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు తప్పకుండా ఉండాలని, సకాలంలో ధాన్యం లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, రైతులకు సకాలంలో వారి ఖాతాలలో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ టిపి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోకల అశోక్ దరఖాస్తు

- రాష్ట్ర అధికార ప్రతినిధికి దరఖాస్తు అందజేసిన పోకల
- అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్టు సమాచారం
- గెలిచి రావాలని సూచన



నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోకల అశోక్ శుక్రవారం లోటస్ పాండ్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు పత్రాలను రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి కి అందజేశారు. తన అభ్యర్థితవాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తున్నట్లు సమాచారం అందినట్లు, టికెట్ తీసుకుని గెలిచి రావాలని సూచించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు దామోదర్, చిట్యాల మండల పార్టీ పల్లె రాజేందర్ గౌడ్, రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య, రాష్ట్ర నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ బరిలో షర్మిల ముఖ్య అనుచరుడు...!

- అభ్యర్థిత్వం ఖరారు అయినట్లు పార్టీ వర్గాలలో గుసగుసలు
- పార్టీ ప్రారంభం నుండే క్రియాశీలక పాత్ర..
- ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న పోకల అశోక్
- షర్మిల ముఖ్య అనుచరుడుగా ముద్ర
- అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటున్నా..పోకల
- నేనున్న అంటూ ముందుకు....







నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20(తీన్మార్ న్యూస్): జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గం, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధినేత వైఎస్ షర్మిల ముఖ్య అనుచరుడు పోకల అశోక్ బరిలో ఉన్నట్లు పార్టీ వర్గాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నియోజకవర్గం ఇంచార్జీ గా బాధ్యతలు నిర్వర్తిస్తూన్న ఆయననీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దింపాలని అధినేత షర్మిల చూస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే శుక్రవారం లోటస్ పాండ్ లో గల పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం



ఇంచార్జి గా కొనసాగుతున్నా ఆయన ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం పార్టీకి అనుకూలంగా కలిసివచ్చింది. ఆయన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండు రోజుల కాల వ్యవధిలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలలో అనుకుంటున్న విషయం. వైఎస్ఆర్ కుటుంబానికి, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి వీర వుడేయుడిగా ఉంటూ పార్టీ స్థాపించిన కాలం నుండి పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా, నల్లగొండ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఉన్న సమయంలో క్రియాశీలక పాత్ర పోషించారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రా ప్రాంతానికి పరిమితం అయినప్పటికీ ఆయనతో సంబంధాలు కొనసాగిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి గా కార్యకర్తలు, అభిమానులను కాపాడుకుంటూ వచ్చి క్రమంలో వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు చేపట్టి నియోజవర్గంలో అన్ని మండలాల్లో మండల పార్టీ కమిటీలు, గ్రామ శాఖ కమిటీలను నియమించి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేశారు.




నియోజకవర్గంలో సమస్యల మీద ప్రజా ఉద్యమాలు నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గం లో మూడు రోజులపాటు జరిగిన షర్మిల పాదయాత్రను, బహిరంగ సభను నార్కెట్పల్లిలో విజయవంతం చేయడంలో రాష్ట్రంలో పాదయాత్రలో కూడా వైఎస్ షర్మిల తోటి ఉంటూ నమ్మినబంటుగా ఉండి అదేవిధముగా రాష్ట్ర



అధికార ప్రతినిధి పిట్ట రామిరెడ్డికి అనుచరుడుగా కొనసాగుతూ వచ్చారు. నియోజకవర్గంలోని బలమైన ఎస్సి సామాజిక వర్గానికి ముఖ్య నాయకులుగా వ్యవహరిస్తూ వైఎస్ఆర్ టిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిస్తే అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీకి ఓటు బ్యాంక్ గండి తప్పదని చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ఎస్సీ సామాజిక వర్గం నుండి అన్ని వర్గాల నుండి క్రైస్తవంలో ఉన్నారు. ప్రధానంగా నకిరేకల్ నియోజకవర్గంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అభిమానించే ఓటర్లు నాయకులు కార్యకర్తలు ఓటు వైఎస్ఆర్టీపీ వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. ప్రధాన అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి గండి పడుతుందని ఓట్లు చీలే ప్రమాదం ఉందని నియోజకవర్గంలో బహిరంగ చర్చించుకుంటున్నారు. ఏమైనాప్పటికీ నకిరేకల్ నియోజకవర్గంలో గెలుపోటంలో శాసించే శక్తి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ శాసిస్తుందని పార్టీ వర్గాలలో, ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.



# మహబూబాబాద్ జిల్లాలో బైరటీస్, సున్నపురాయి, గ్రానైట్ నిక్షేపాలు



మహబూబాబాద్, : అపార ఖనిజాలు ఉన్నా అనుబంధ కంపెనీల ఏర్పాటు కు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోతోంది. స్థానికంగా ఎలాంటి ఉపాధి మార్గాలు లేకపోవడంతో యువత, ప్రజలు పని కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వివిధ ఖనిజాలకు సంబంధించి 197 లీజ్ అగ్రిమెంట్లు నడుస్తున్నాయి. గార్ల ఏజెన్సీలో బైరటీస్ ఖనిజం, గంగారం ఏజెన్సీలోని కణుజు వాగు వద్ద సున్నపురాయి నిల్వలు ఉన్నాయి. అలాగే జిల్లా వ్యాప్తంగా బ్లాక్ గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయి. జిల్లాలో డోలమైట్, బైరటీస్ కలిపి 2 లీజ్‌లు కొనసాగుతుండగా, విడివిడిగా డోలమైట్‌కు 1, బైరటీస్‌కు 4, క్వార్జ్‌కు 1, బ్లాక్ గ్రానైట్ 168, కలర్ గ్రానైట్ 2, స్టోన్ అండ్ మెటల్‌కు కలిపి 19 లీజ్‌లు కొనసాగుతున్నాయి. గార్ల మండలం శేరిపురం, పోచారం రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్‌మెంట్ 12, 13, 11లో సుమారు1300 ఎకరాల్లో బైరటీస్ గనులు విస్తరించి ఉన్నా యి. ఇందులో సర్వే నంబర్ 78లో 300 ఎకరాలు, సర్వే నంబర్ 57, 58లో 300 ఎకరాల్లో తవ్వకాలకు మాత్రమే అధికారిక అనుమతులు ఉన్నాయి. కానీ కొందరు వ్యక్తులు వంద లాది ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరుపుతూ కో ట్లు గడించారు. 1965 నుంచి ఈ గనుల లీజ్ పొందిన ప్రైవేట్ కంపెనీ తర్వాత ప్రత్యేక మినహాయింపులు పొంది 2009 వరకు తవ్వకాలు కొనసాగించింది. తర్వాత గార్ల బైరటీస్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉందని అనుమతులను రద్దు చేయాలని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కోరడంతో సుప్రీంకోర్టు జాయింట్ సర్వేకు తీర్పు ఇచ్చింది. గార్ల ఏజెన్సీలో బైరటీస్‌కు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. టన్ను ఖనిజం రూ.10 నుంచి 15 వేలు పలుకుతోంది. పెట్రోల్ ట్యాంకుల నిర్మాణం, గ్యాస్ పైపుల తయారీ, ఔష దాల తయారీ, రాతి కళాఖండాలు, పె యింటింగ్ వర్క్‌లోనూ ఖనిజా న్ని ఉపయోగిస్తారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గంగారం ఏజెన్సీ మడగూడెం శివారు కణుజు వాగు ప్రాంతంలో రూ. కోట్ల విలువైన సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయి. ఇక్కడి గిరిజనులు సున్నపురాయిని ముద్దలుగా చేసి నామమాత్రపు ధరకు దళారులకు అమ్ముతుంటారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన దళారులు నర్సంపేట, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో ఎక్కువ రేటుకు విక్రయిస్తారు. మడగూడెంలో రెండు దశాబ్దాల కింద స్థాపించిన చాక్‌పీసుల తయారీ ఫ్యాక్టరీకి పాలకులు సహకరించకపోవడంతో ఆ మెషీన్లు తుప్పు పట్టి పాడైపోయాయి. ఈ ఖనిజంతో శానిటరీ, తెల్లటి వస్తువులు, కప్పులు, సాసర్లు, పింగాణి పాత్రలు, చాక్‌పీసులు తయారు చేయవచ్చు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ గ్రానైట్, ఇతర ఖనిజ నిక్షేపాలున్నా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం లేదు. దీంతో ఇక్కడ దొరికే ఖనిజాలను రోజూ వందల లారీల్లో ఖమ్మం, చెన్నై, ఇతర ప్రాంతాల కు తరలిస్తున్నారు. స్థానికంగా కంపెనీలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి దొరక డంతో పాటు, ఇన్‌కం పెరుగుతుంది. – మాచర్ల వెంకన్న, ఖానాపురం మహబూబాబాద్ జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలున్నా అనుబంధ కంపెనీలు లేకపోవడంతో యువతకు ఉపాధి కరువైంది. దీంతో స్థానికులు వివిధ పనుల కోసం సూరత్, భీవండి, ముంబై, హైదరాబాద్ వంటి నగరాలకు వలస పోతున్నారు. దీంతో పాటు జిల్లా రెవెన్యూ కూడా తక్కువగా ఉండడంతో అభివృద్ధిలో వెనుకబడిపోతోంది. జిల్లాలో దొరికే ఖనిజాలకు సంబంధించిన కంపెనీలు స్థానికంగా ఏర్పాటు చేస్తే వలసలు తగ్గడంతో పాటు, జిల్లా ఇన్‌కం పెరుగుతుందని పలువురు భావిస్తున్నారు.

# ఇరుకు గదులు.. తొలగని ఇబ్బందులు



రెబ్బెన:మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో సమస్యలతో సతమతమవుతున్నాయి. అద్దె భవనాలు.. ఇరుకు గదుల్లో నిర్వహణ కొనసాగుతుండటంతో వేసవిలో చిన్నారులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లాలో 100 కేంద్రాలకు పైగా విద్యుత్తు సౌకర్యం లేకపోగా, మరికొన్నింటిలో ఫ్యాన్లు లేవు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతకు పిల్లలు చెమటతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కుమురం భీం జిల్లాలో అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 973 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో ప్రధాన కేంద్రాలు– 834, మినీ అంగన్‌వాడీలు 139 ఉన్నాయి. కేవలం 296 కేంద్రాలకు పక్కా భవనాలు ఉండగా.. 303 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మిగతా 374 కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ భవనం, ప్రభుత్వ పాఠశాల తదితర భవనాల్లో ఉచితంగా నడుస్తున్నాయి. కేంద్రాల్లో పౌష్టికాహారం తప్పితే ఎలాంటి వసతులు కనిపించడం లేదు. పిల్లలకు పూర్వ ప్రాథమిక అందించేందుకు ఏటా కేంద్రాలకు ఆట వస్తువులు అందిస్తున్నారు. వాటిని వినియోగించడానికి అనువైన స్థలం.. కనీసం భద్రంగా పెట్టడానికి చాలాచోట్ల జాగా లేదు. చిన్నచిన్న గదులు ఉండటంతో ఇటు పిల్లలను ఆడించడం, వస్తువులను భద్రపర్చడం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు తప్పడం లేదు. పౌష్టికాహారం తీసుకోవడానికి వచ్చినప్పుడు కనీసం పది మంది కూడా కూర్చోలేని పరిస్థితి. ఇక మరుగుదొడ్లు, శౌచాలయాలు లేక ఒంటికి రెంటింకీ బయటకు పరుగులు తీయాల్సి వస్తోంది.

# ప్రారంభించిన నెల రోజులకే తాగునీటి పైపులైన్‌కు లీకేజీలు..



కాసిపేట: బెల్లంపల్లి ఏరియాలోని మాదారం టౌన్‌షిప్‌నకు తాగునీటిని అందించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో కొత్త పైపులైన్ ప్రారంభించిన నెల రోజుల్లోనే లీకేజీలు ఏర్పడుతున్నాయి. పనులు పూర్తి కాకున్నా గుత్తేదారుకు బిల్లులు చెల్లించారు. లీకేజీలు, ఇతర పనులను సింగరేణి, కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో తిరిగి పాత పైపులైన్ ద్వారానే మాదారం టౌన్‌షిప్‌లోని కార్మిక కుటుంబాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. బెల్లంపల్లి ఏరియాలోని మాదారం టౌన్‌షిప్‌లోని కార్మిక కుటుంబాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ఐబీ ప్రాంతంలో మూత పడిన మహావీర్‌ఖని 1ఇంక్లైన్ నుంచి 2012లో భూగర్భంలో నుంచి పైపులైన్ వేశారు. రెండేళ్లుగా లీకేజీలు అధికమవడంతో ఆ ప్రాంతం మీదుగా సుమారు 3 కి.మీ. మేర ఓపెన్ పైపులైన్ వేసేందుకు ఏరియా అధికారులు ప్రతిపాదించారు. సుమారు రూ. 8 లక్షల పైచిలుకు అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఆ పనులను ఓ గుత్తేదారుకు అప్పగించారు. పైపులు, ఇతర సామగ్రిని సింగరేణి యాజమాన్యం అందించగా పైపులైన్ ఏర్పాటు పనులు గుత్తేదారు చేపట్టాలి.

# ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వచ్చినా తగ్గని ట్రాఫిక్

గచ్చిబౌలి,:ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ లో ఐటీ ఉద్యోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఆఫీసు లకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేందుకు ట్రాఫిక్ లో నరకం చూస్తున్నారు. ఐటీ కారిడార్ లో ఉదయం, సాయంత్రం వేళల్లో కార్లు, బైక్ ల వేగం 10 నుంచి 30 స్పీడ్ దాటడం లేదు. 10 కిలోమీటర్ల దూరానికి గంటకు పైనే టైమ్ పడుతోంది. దీంతో ఈ ట్రాఫిక్ లో ఆఫీసుకు వెళ్లడం కంటే ఇంట్లో ఉండి వర్క్ ఫ్రం హెూం చేసుకోవడమే బెస్ట్ అని చాలా మంది భావిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతోందే తప్ప తగ్గడం లేదు. ఉదయం, సాయంత్రం నరకం మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి ఏరియాల్లో ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసే ఐటీ ఉద్యోగులతో, ఇతర జాబ్ లు చేసేవారు సిటీ నలుమూలల నుంచి క్యాబ్ లు, బైక్ లు, సొంత కార్లు, పబ్లిక్ సర్వీసులలో ఐటీ కారిడార్ కు చేరుకుంటారు. దీంతో ఈ రూట్లలో ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ విపరీతంగా ఉంటోంది. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రాంతంలోని రోడ్లు మొత్తం వెహికల్స్ తో నిండిపోయి ఉంటాయి. బంపర్ టూ బంపర్ అన్న విధంగా వెహికల్స్ మూవ్ అవుతూ ఉంటాయి. ఇంతటి తీవ్ర ట్రాఫిక్ కారణంగా ఐటీ ఉద్యోగులు ఇబ్బందిపడుతున్నారు.

# రూ.కోట్ల విలువైన భూములకు రక్షణ కరవు

నర్సాపూర్: రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ కరవైంది. ఆక్రమణలకు గురవుతున్న భూములను అధీనంలోకి తీసుకుంటున్న అధికారులు అంతటితో వారి పని ముగిసిందన్నట్లు వ్యవహరిస్తున్నారు. తరవాత వాటిపై నిఘా పెట్టడం లేదు. సూచిక బోర్డులు తొలగిపోతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో కొన్నింటికి ప్రభుత్వ నిధులతో కంచెలు ఏర్పాటు చేశారు. వాటిని సైతం అక్రమార్కులు తొలగించేస్తున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని నత్నాయిపల్లిలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ పరిశోధనా స్థానానికి సమీపంలో 2011 నవంబరు 14న భూ కొలతల శాఖ జిల్లా అధికారులు సర్వే సంఖ్య 113లో భూముల సర్వే నిర్వహించారు. ఇందులో 77.04 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. చుట్టుపక్కల ఉన్న 113-2, 113-3 సర్వే సంఖ్యలలోని భూముల సర్వేనూ చేపట్టి వాటికి హద్దులు నిర్ణయించారు. ఆ తరవాత సమగ్ర సర్వేలో మొత్తం 31.07 ఎకరాల మిగులు భూమి బయట పడింది. దీంతో ఆ భూమి ప్రభుత్వానిదిగా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు సూచిక బోర్డులు పాతారు. కొందరు ఈ భూములపై కన్నేసి అధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హద్దుల ఏర్పాటుకు సిమెంటు స్తంభాలను పాతారు. రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో వారు వెళ్లి వాటిని కూల్చివేశారు. తొలగించిన సూచికల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయించారు. ఇలా మూడు నాలుగుసార్లు సూచికలను సైతం అక్రమార్కులు తొలగించేశారు. ఇక్కడ ఎకరం భూమి రూ.కోటి పలుకుతోంది. దీంతో అందరి కన్ను వాటిపైనే పడింది. తూప్రాన్ మార్గంలో 79 సర్వే సంఖ్యలో సుమారు అయిదెకరాల భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ సూచిక బోర్డులు పెట్టారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.10 కోట్ల



వరకూ ఉంటుంది. తరవాత పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు గతంలో ఆక్రమణకు యత్నించారు. వారిపై పోలీసు కేసు సైతం నమోదైంది. నర్సాపూర్‌లోని ఆర్టీసి బస్‌డిపో వెనకాల అయిదెకరాల ప్రభుత్వ భూమిని గుర్తించగా.. దాని విలువ రూ.10 కోట్ల వరకూ ఉంటుంది. దీనికి కంచెతోపాటు అక్కడక్కడా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సూచిక బోర్డులు ధ్వంసమైనా పట్టించుకోవడం లేదు. పట్టణంలోని సర్వే సంఖ్య 79లో అత్యంత విలువైన స్థలాలను హైదరాబాద్, తూప్రాన్ మార్గాల్లో రెవెన్యూ అధికారులు స్వాధీనపర్చుకున్నా వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో తిరిగి కబ్జాకు గురవుతున్నాయి. కార్యాలయంలో ప్రధానంగా ఆర్ఐ, సర్వేయర్ తదితర పోస్టులు ఖాళీగా ఉండటంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ భూములపై పర్యవేక్షణ చేయలేకపోతున్నాం. నత్నాయిపల్లిలో ఎన్నోసార్లు సూచికలు ఏర్పాటు చేసినా తొలగిస్తున్నారు. తిరిగి ఏర్పాటు చేయిస్తాం. ఆక్రమణకు యత్నించగా హద్దులు తొలగించాం. అన్నింటినీ స్వయంగా పరిశీలిస్తాం. ఆక్రమణలకు గురైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. సూచిక బోర్డులు ధ్వంసమైతే కొత్తవాటిని ఏర్పాటు చేయిస్తాం.

# జిల్లా చెరకు సరిహద్దు దాటింది!



జహీరాబాద్: జిల్లాలోని చక్కెర పరిశ్రమ యాజమాన్యాల తీరుతో విసుగు చెందిన కొందరు తమ పంటను ఇతర ప్రాంతాలకు తరలించడంతో స్థానిక చెరకు గానుగ లక్ష్యం నెరవేరలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చెరకు సీజన్ ఇటీవలే ముగియగా.. జిల్లాలోని 40 శాతం చెరకు ఇతర ప్రాంతాలకు తరలినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విత్తు నాటినప్పటి నుంచి మిల్లులకు తరలించి గానుగ పూర్తయ్యే వరకు కంటిమీద కునుకు ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరికొన్ని సార్లు చక్కెర మిల్లు యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు అన్నదాతలు ఇబ్బందులను తట్టుకోలేక చెరకుకు బదులు వేరే పంటల వైపు మళ్లుతున్నారు. జహీరాబాద్‌పైనే ఎక్కువ ప్రభావం: జిల్లాలో గణపతి, ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలున్నాయి. ఈ సంవత్సరం 12,600 మంది రైతులు 30 వేల ఎకరాల్లో చెరకు పంట సాగు చేశారు. 12 లక్షల పైచిలుకు టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేశారు. రెండు పరిశ్రమల్లో కలిపి ఈ సీజన్‌లో 6.40 లక్షల టన్నుల చెరకు గానుగాడించారు. విత్తనం, రసం, ఇతర అవసరాలకు 1.50 లక్షల టన్నులు పోగా, 3.50 లక్షల టన్నుల పైచిలుకు పంట కర్ణాటక, మహారాష్ట్రలోని పరిశ్రమలకు తరలినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. జహీరాబాద్ ప్రాంతం నుంచే ఎక్కువ చెరకు బయటికి వెళ్లింది. ట్రైడెంట్ పరిశ్రమలో నాలుగు లక్షల టన్నుల క్రషింగ్ లక్ష్యం కాగా, కేవలం 2.55 లక్షల టన్నులు మాత్రమే గానుగాడించారు. గణపతి పరిశ్రమలో 4.50 లక్షల టన్నులు గానుగ లక్ష్యం కాగా.. 3.84 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేశారు. ట్రైడెంట్ పరిశ్రమ నవంబరులో చెరకు గానుగ ప్రారంభించి.. ఫిబ్రవరి 17న ముగించింది. గణపతి పరిశ్రమ ఈ నెల 3 నుంచి క్రషింగ్‌ను నిలిపేసింది. ఈ రెండు కలిపి జిల్లాలోని రైతులకు ఇంకా రూ.69 కోట్లు చెల్లించాల్సి ఉంది. ట్రైడెంట్‌లో టన్ను ఒక్కంటికి రూ.3,270 చొప్పున 2.55 లక్షల టన్నులకు రూ.88 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.54 కోట్లు చెల్లించింది. రూ.29 కోట్ల బిల్లులు ఇవ్వాల్సి ఉంది. గణపతి పరిశ్రమలో టన్ను ఒక్కంటికి రూ.3,477 చొప్పున మొత్తం 3.84లక్షల టన్నులకు రూ.132 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.92 కోట్లు చెల్లించింది. రూ.40కోట్లు బకాయిలున్నాయి. రైతులు, పరిశ్రమల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ సీజన్‌లో చెరకు గానుగ ప్రశాంతంగా ముగిసింది. పరిశ్రమల యాజమాన్యంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ రైతులకు సకాలంలో బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నాం. రైతులకు ఇవ్వాల్సిన బిల్లులకు సరిపడా చక్కెర, మొలాసిస్ నిల్వలు పరిశ్రమల్లో ఉన్నాయి. బిల్లులు చెల్లిస్తేనే వాటి అమ్మకాలకు అనుమతి ఇస్తాం. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫిర్యాదు చేయాలి.

# ఆయకట్టులో మేజర్ సమస్యలు



నడిగూడెం:సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలోని ఆయకట్టులో 18 మేజర్ కాల్వలున్నాయి. వీటి కింద 1.36 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. క్షేత్ర స్థాయిలో సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులకు సాగునీరు అందించడంలో మేజర్ కాల్వలు కీలక భూమిక పోషిస్తున్నాయి. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో 0 కి.మీ. నుంచి సూర్యాపేట జిల్లా పరిధిలోని 138.7 కి.మీ. వరకు ఉన్న ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు సాగర్ ఎడమ ప్రధాన కాల్వకు అనుబంధంగా మేజర్ కాల్వలను ఏర్పాటు చేశారు. ఈ కాల్వల్లో ఒక్కో దాని పరిధిలో 5వేల ఎకరాల నుంచి 12 వేల ఎకరాల వరకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టారు. దశాబ్ద కాలం నుంచి మేజర్ కాల్వలు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఫలితంగా కాల్వల్లో పూడిక, కంపచెట్ల మయంగా మారి, చివరి భూముల వరకు సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన మేజర్ కాల్వలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో పలు చోట్ల కాల్వ కట్టలు కోతకు గురై, బలహీనంగా మారాయి. స్థిరీకరించిన ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా కాల్వలను డిజైన్ చేసినప్పటికీ నిర్ధారించిన మోతాదులో సాగునీరు విడుదల చేస్తే కాల్వలు పలు చోట్ల కట్టలు తెగిపోతున్నాయి. దీంతో అధికారులు నీటి విడుదల సామర్థ్యం తగ్గించడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. మరి కొన్ని చోట్ల అక్రమంగా ఏర్పాటు చేసిన పంపు మోటార్లతో సాగునీటిని వినియోగించడం వల్ల చివరి భూములకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో మేజర్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను నిర్వహించేందుకు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేశారు. వీటి ఆధ్వర్యంలో కాల్వల నిర్వహణ మరమ్మతులు చేపట్టేవారు. గత ప్రభుత్వాలు సాగునీటి సంఘాలను రద్దు చేయడంతో వీటి పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. కాల్వల నిర్వహణ బాధ్యతను సాగునీటి పారుదల శాఖ అధికారులకు అప్పగించినప్పటికీ క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేక, పర్యవేక్షణ కొరవడి, మేజర్ కాల్వల పరిధిలో స్థిరీకరించిన ఆయకట్టులో సగం భూములకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. నడిగూడెం మండల పరిధిలోని పాలవరం మేజర్ కాల్వను రైతులే ఏటా విరాళాలతో కాల్వల పూడిక, కంపచెట్ల తొలగింపు పనులు చేపడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మేజర్ కాల్వల మరమ్మతు పనులకు నిధులు కేటాయించి ఈ లో పనులు చేపట్టి, పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఎడమ కాల్వల పరిధిలోని మేజర్ కాల్వల మరమ్మతులకు నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాం. ఈ సీజన్‌లో మేజర్ కాల్వల పరిధిలో తూములు, షట్టర్ల మరమ్మతు పనులు చేపట్టాం. నిధులు మంజూరైతే పూర్తి స్థాయిలో మరమ్మతు పనులు చేపడతాం.

# హంగులతో కుటీరం.. పెరగనున్న పర్యాటకం

నర్సాపూర్: అటవీ పరిసరాల్లో సురక్షితంగా ఉంటూ అనేక రకాల వృక్షాల గాలి, వివిధ జంతువుల శబ్దాలు, ఉనికిని ఆస్వాదిస్తూ సహజత్వానికి దగ్గరగా ఉండేందుకు ఎక్కడెక్కడ అవకాశాలున్నాయని పర్యాటకులు పరిశీలిస్తుంటారు. వారి అభిరుచికి అనుగుణంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక హంగులతో కుటీరాలు నిర్మించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని పట్టణ ఉద్యానంలో సందర్శకులను ఆకట్టుకునేలా కోట్ల రూపాయలతో ఐదు కుటీరాలు నిర్మించారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు విడిది చేసేందుకు వీలుగా అతిథి గృహాలు, వంట గది, భోజనశాల, రిసెప్షన్ గదులను, నీటి ట్యాంకును నిర్మించారు. ఇందుకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్రైవేటులో నిర్వహించే రిసార్ట్‌ను తలదన్నేలా అన్ని హంగులు ఉంటాయి. అత్యాధునిక డిజైన్లు, వసతులు అందంగా రూపుదిద్దుతున్నారు. సకాలంలో పనులన్నీ పూర్తయితే వచ్చే నెలలో ప్రాంభిస్తారు. పర్యాటకుల ఆసక్తి, అభిరుచిని దృష్టిలో పెట్టుకుని వారు అడవిలో కుటుంబంతో పాటు రాత్రిపూట నిద్రించేలా, హాయిగా గడిపేందుకు నర్సాపూర్ పట్టణ ఉద్యానంలో కుటీరాలకు సొకులు అద్దుతున్నారు. రూ.20 కోట్లను వ్యయం చేసి ఏర్పాటు చేసిన పట్టణ ఉద్యానాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా 2020 జూన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. పచ్చని అడవుల అందాలు, ఆహ్లాదకర వాతావరణంలో సందర్శకులను ఇక్కడి ఉద్యానం నెలకొంది. జంట నగరాల నుంచి, పొరుగు జిల్లాల నుంచి పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. అటవీ అధికారులు తమ కుటుంబంతో ఇక్కడకు వచ్చి ఉండటానికి ప్రత్యేక ఏర్పాట్లున్నాయి. ఏడాదిన్నర క్రితం నిర్మాణాలు ప్రారంభించగా ఆగుతూ సాగుతూ దాదాపు పూర్తి కావస్తున్నాయి. నర్సాపూర్ రాయరావు చెరువు నీటికి అత్యంత సమీపంలో వీటిని నిర్మించారు. కుటీరాల్లో ఉండి రాత్రిపూట అద్దాలతో కూడిన తలుపుల



లోపల నుంచి అటవీ ప్రాంతాన్ని, చెరువును వీక్షించేలా, వన్యప్రాణుల సంచారాన్ని గమనించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ రాత్రిపూట గడపటమనేది జీవితంలో చిరస్థాయిగా, మరచిపోలేని అనుభూతిగా నిలిచిపోతుంది. ఒక్కో కుటీరానికి రూ.9 లక్షలు చొప్పున వెచ్చించారు. గోడలు, కప్‌బోర్డు, మంచాలు, ఫర్నీచర్, శౌచాలయాలు ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా ఆధునికంగా ఉన్నాయి. పనులకు నిష్ణాతులైన పనివారిని ఇతర రాష్ట్రాల నుంచి రప్పించారు. రెండు అతిథి గృహాలను రూ.18 లక్షలతో పూర్తి చేశారు. పీసీసీఎఫ్, సీసీఎఫ్ స్థాయి ఉన్నతాధికారులు, అడవులసందర్శనకు వచ్చే వారు అతిథి గృహాల్లో ఉంటారు. వంట, భోజనశాల, ఇతర హాళ్లను రూ.14 లక్షలతో చేపట్టారు. కుటీరాలు ప్రారంభమైతేపర్యాటక శోభ మరింత పెరగనుందని అధికారులు భావిస్తున్నారు. ఉద్యానం లోపలికి వెళ్లేందుకు దారి వేశారు. ప్రహరీ నిర్మించాల్సి ఉంది. అందమైన మొక్కలు పెట్టాల్సి ఉంది. సైక్లింగ్ ట్రాక్ నిర్మాణం సైతం పూర్తి చేశారు. ఒక గదిలో 30 సైకిళ్లు భద్రపరచవచ్చు. ఉదయం, సాయంత్రం ఈ సైకిళ్లను తీసుకొని విహరించవచ్చు.

# అతివల ఆరోగ్యానికి భరోసా

మిర్యాలగూడ:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 ఆసుపత్రులను ఎంపికచేశారు. ఆయా ఆసుపత్రులలో మహిళలకు అవసరమైన అన్నిరకాల వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే ఎంపిక చేసిన ఆసుపత్రుల వైద్యాధికారులకు శిక్షణ పూర్తయింది. సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8 నుంచి ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ఆయా పరీక్షలు ప్రారంభిస్తారు. అనారోగ్య సమస్యలు గుర్తించిన వారిని మెరుగైన సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు పంపి ఇతర వైద్య పరీక్షలు చేయనున్నారు. ఈ ఆసు పత్రులకు ప్రత్యేక అధికారులను నియమించారు. మహిళలు సాధారణంగా ఎదుర్కొనే 8 రుగ్మతలకు సంబంధించి స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, చికిత్సలపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. నల్గొండ జిల్లాలో నిడమనూరు, వేములపల్లి, డిండి, మర్రిగూడ, కట్టంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు నల్గొండ మాన్యంచల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. యాదాద్రి జిల్లాలో బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల,





త్రిపురవరం, పెన్‌పహాడ్, నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సూర్యాపేట అంబేద్కర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం. ఓరల్, సర్వేకల్, రొమ్ము కేన్సర్ల స్క్రీనింగ్, అవసరమైన వారికి వైద్యం, పరికరాలు, మహిళా రేడియోగ్రాఫర్లు, స్టాఫ్ నర్సులు, రేడియాలజిస్టులు సిద్ధంగా ఉండేలా చర్యలు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారు. అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేస్తారు. మహిళలకు వైద్య పరీక్షలు చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నాం. గ్రామాల్లో మహిళలను చైతన్య పరిచి వైద్య పరీక్షలు చేయించుకునేలా ఆశ, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం.

# మంట రాజుకుంటే.. ఆర్పే మార్గమేది?




నిర్మల్,: అగ్నికి ఆహుతైతే మిగిలేది బూడిదే. విద్యుదాఘాతం, అజాగ్రత్తతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాల్లో అగ్నిమాపక శకటాలు సమయానికి రాకపోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదముంది. నివాస గృహాల్లో, పాఠశాలలు, ఆసుపత్రులు, గోదాముల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయకపోతే అంతా బుగ్గిపాలవుతోంది. జిల్లాలో జనాభా విస్తరిస్తున్నా.. అందుకను గుణంగా కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ అగ్నిమాపక కేంద్రాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. కాలం మొదలుకావడంతో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నిర్మల్ పరిధిలో సారంగాపూర్, మామడ మండల పరిధిలో పదుల సంఖ్యలో తండాలు ఉన్నాయి. కొన్నిచోట్లకు వాహనం వెళ్లడం కష్టమే. ఇలాంటి ప్రాంతాలకు మినహాయిస్తే ఇతర ప్రాంతాలకు రహదారులున్నా.. ఉన్న ఒకే వాహనంతో పూర్తిస్థాయి సేవలు అందించడం కష్టం. ఒక మిస్ట్ బుల్లెట్ (ద్విచక్రవాహనం) ఉంది. నిర్మల్ ప్రాంతంలో ఏక కాలంలో రెండు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పరిస్థితి ప్రశ్నార్థకమే. ఆ సమయంలో భైంసా నుంచి 40 కిలోమీటర్లు, ఖానాపూర్ నుంచి 35 కి.మీ. ఇచ్చోడ నుంచి 55 కిలోమీటర్ల దూరం నుంచి ఫైరింజన్లు రావాల్సి ఉంటుంది. ఇక్కడ అదనంగా సిబ్బందిని నియమిస్తే ఒకేసారి రెండు ప్రమాదాలు జరిగితే వెంటనే చేరుకుని అక్కడున్న ప్రమాద పరిస్థితులను అదుపులోకి తీసుకరావచ్చు. భైంసాలో పత్తి జిన్నింగు మిల్లులూ ఎక్కువే. ఇక్కడ ఒక అగ్నిమాపక వాహనం, మిస్ట్ బుల్లెట్ ఉంది. ఒకే సమయంలో రెండు ప్రమాదాలు జరిగినా.. భైంసాతో పాటు ఇతర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినా ఈ వాహనం వెళ్లాలంటే దూరభారం ఎక్కువే. అదనంగా మరో వాహనం, అదనంగా సిబ్బందిని నియమించాల్సిన అవసరముంది. ఖానాపూర్‌లోని రైతు విశ్రాంతి భవనంలో కార్యాలయం ఉంది. వివిధ ప్రాంతాల నుంచి డ్రైవర్లు డిప్యూటేషన్ ప్రాతిపదికపై వచ్చిన ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి తగిన వసతి, వాహనం నిల్వ చేసేందుకు సౌకర్యాల్లేవు. ఈ కేంద్రం పరిధిలో అటవీ ప్రాంతం, గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. రహదారులు పూర్తిస్థాయిలో అనువుగా లేవు. ఫలితంగా ప్రమాద సమయంలో వాహనం సకాలంలో చేరుకోవడం కాస్త కష్టమే. ఇక్కడ ఒక అగ్నిమాపక వాహనం ఉంది. ఇక్కడున్న నీటి మోటారు ద్వారా వాహనంలో నీరు నింపుతున్నారు. అత్యవసర సమయంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నాలుగున్నర సంవత్సరాల క్రితం ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు స్థలం ఎంపిక చేసినా.. ఇంకా పనులు మొదలుపెట్టలేదు. ఇక్కడ ముగ్గురు డ్రైవర్ ఆపరేటర్లు, నలుగురు ఫైర్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

# పర్యవేక్షణ లేక తగ్గుతున్న ప్రసవాలు




నర్సంపేట: నర్సంపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య తగ్గుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉదాసీనత.. కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. మహిళా వైద్యురాళ్ల పంచాయతీ కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏడాదికి పైగా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది మధ్య గొడవలు జరగడం సాధారణమైంది. ఆసుపత్రి వరకే పరిమితమైన పంచాయతీ ఇటీవల రచ్చకెక్కింది. మహిళా వైద్యురాళ్ల గలాటాపై జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) అశ్విని తానాజీ వాకడే విచారణ నిర్వహించారు. గతంలో ఇద్దరు మహిళా వైద్యులున్నప్పుడు జరిగిన కాన్పుల కంటే ప్రస్తుతం ముగ్గురు మహిళా వైద్యురాళ్లున్నా తగ్గడం గమనార్హం. జిల్లాల పునర్విభజనకు ముందు ఇక్కడి ఆసుపత్రిలో ఇద్దరు మహిళా వైద్య నిపుణులున్నప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏరియా ఆసుపత్రులతో పోటీపడి వైద్యం అందించేవారు. ప్రసవాల్లో అప్పట్లో నర్సంపేట ఆసుపత్రి మొదటి స్థానం పొందగా అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ ఆసుపత్రి వైద్యులను అభినందించారు. తర్వాత ఆసుపత్రికి కాన్పుల కోసం వచ్చే రోగుల సంఖ్య పెరగడంతో ఉన్నతాధికారులు వైద్యుల సంఖ్యను పెంచారు. ప్రస్తుతం ముగ్గురు మహిళా వైద్యురాళ్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో ఇద్దరు రెగ్యులర్ వైద్యులు కాగా ఒకరు ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్నారు. ముగ్గురు మహిళా వైద్యురాళ్ల మధ్య తరుచూ ఏదో ఒక గొడవ జరుగుతోంది.

ఆసుపత్రిలో జరిగే సంఘటనలు కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఆసుపత్రికి తీసుకొచ్చి అడిగిస్తుండటంతో తోటి వైద్యులు, సిబ్బంది, రోగులకు కొంత అసౌకర్యం కలుగుతోంది. సూపరింటెండెంట్ గదికెళ్లి పంచాయతీపై నిలదీసినట్లు సమాచారం. ఓ వైద్యురాలు తోటి వైద్యులను, సిబ్బందిని రాయలేని పదాలతో దూషిస్తోందనే ప్రచారం సాగుతోంది. ప్రాథమిక స్థాయిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కట్టడి చేయనందునే పరిస్థితి చేయిదాటిందని కొందరు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసినట్లు తెలిసినా తీసుకున్న చర్యలు శూన్యం. ఉన్నతాధికారులు చొరవజూపి పరిస్థితిని చక్కదిద్దకుంటే ప్రభుత్వ వైద్యానికి ప్రజలు దూరమయ్యే అవకాశముంది.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫమైందని పీఆర్టీయూ కొమురం భీమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ పేర్కొన్నారు. నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, బాలికల, మార్కెట్ లైన్, పీహెచ్ ఈఎస్ పాఠశాలను సందర్శించి పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. పీఆర్టీయూ నాయకులు జనార్దన్‌రెడ్డి, వాణిశ్రీ, జహీరుద్దిన్, సుదర్శన్, హెచ్ఎంలు శ్రీనివాస్, నాజరీన్ బేగం, శశికుమార్, హానీఫ్ పాల్గొన్నారు. అదే విధంగా మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీఆర్టీ యూ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గౌరవాధ్యక్షు డు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పీఆర్టీయూ మండ లాధ్యక్షుడు పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాసరావు, సభ్యులు ప్రకాష్, నాయకులు గోపా ల్‌రెడ్డి, శేఖర్, వెంకటేష్, రాజు, ప్రకాష్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బహుజన క్లాస్ టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ఎస్ విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మక్తల్ పట్టణంలోని ఆయా పాఠశాలలు, గురుకుల పాఠ శాలల్లో ప్రచారం నిర్వహించారు. దామరగిద్ద, హైస్కూల్, కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండలంలోని స్టేట్ టీం సభ్యులు పీ ఆర్టీయూ మండల నాయకులు సందర్శించి ఉపా? ధ్యాయులను కలసి ప్రచారం నిర్వహించారు. పీఆర్టీ యూ మండల నాయకులు సత్యనారాయణ, విశ్వనాథ్, శంబులింగం ఉన్నారు.

ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ టీ రాష్ట్ర భాషోపాధ్యా య సంస్థ అభ్యర్థి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జీవో 317 ద్వారా ఉపాధ్యాయులను ఇతర జిల్లాలకు బదిలీ చేయడంతో నరక యాతన అనుభవిస్తున్నార ని, జిల్లా స్పౌజ్ కేసులకు సంబంధించి బదిలీల నిర్ణయాన్ని వెనక్కీ తీసుకోవాలన్నారు.

# మా వ్యాపార ప్రణాళికలకు తగిన నిధులున్నాయ్

## - అదానీ గ్రూప్ వెల్లడి
## - మార్కెట్లను శాంతపరచే యత్నం





దిల్లీ: షేర్ల విలువల పతనానికి అడ్డుకట్టవేసే యత్నాల్లో అదానీ గ్రూప్ ఉన్నట్లు కనిపిస్తోంది. తమ పెట్టుబడి ప్రణాళికల విషయంలో ముందుకే వెళుతున్నట్లు.. అన్నిటికీ పూర్తి స్థాయిలో నిధులు ఉన్నట్లు గ్రూప్ పేర్కొంది. వాటాదార్లకు తగిన ప్రతిఫలాలను ఇవ్వగలమని ధీమా వ్యక్తం చేసింది. షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందంటూ జనవరి 24న అదానీ గ్రూప్‌పై అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసినప్పటి నుంచి, ఇప్పటిదాకా గ్రూప్‌నకు చెందిన ఏడు నమోదిత కంపెనీల మార్కెట్ విలువ సగానికి పైగా తగ్గిన సంగతి తెలిసిందే. అయితే ఆరోపణలన్నిటినీ అదానీ గ్రూప్ కొట్టిపారేసింది. గ్రూప్‌లోని ప్రతి కంపెనీ బ్యాలెన్స్‌షీట్ చాలా బలంగా ఉందని గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎర్కొన్నారు. 'పరిశ్రమను ముందుండి నడిపించే సామర్థ్యం, బలమైన కార్పొరేట్ పాలన, భద్రమైన ఆస్తులు, సరిపడా నగదు నిల్వలు మా సొంతం. మా వ్యాపార ప్రణాళికలన్నింటికీ తగిన నిధులున్నాయ'ంటూ ఆ యన చెప్పుకొచ్చారు. వృద్ధి లక్ష్యాలు, మూలధన వ్యయాల్లో కోత విధించొచ్చన్న వార్తలను అదానీ గ్రూప్ కొట్టిపారేసింది. ప్రాజెక్టులు ఆసల్యం అవ్వొచ్చు కానీ.. వాయిదా పడడం లేదా విరమించుకోవడం జరగదని స్పష్టం చేసింది. సౌర విద్యుత్తు, హరిత హైడ్రోజన్, విమానాశ్రయాల విస్తరణ ప్రణాళికలు అనుకున్న సమయానికే పూర్తి అవుతాయని వివరించింది. 'ఒక్కసారి మార్కెట్ స్థిమితపడితే.. గ్రూప్‌లోని ప్రతీ కంపెనీ తన సొంత క్యాపిటల్ మార్కెట్ వ్యూహాన్ని సమీక్షిస్తుంది. వాటాదార్లకు మంచి ప్రతిఫలాలను ఇచ్చే సత్తా మా పోర్ట్‌ఫోలియోకు ఉంద'ని ఆ ప్రతినిధి వివరించారు. బెర్న్‌స్టీన్ రీసెర్చ్ ప్రకారం.. అదానీ గ్రీన్‌కు తన మొత్తం రూ.22,000 కోట్ల బకాయిలను గడువు (2025 మార్చి )లోగా తీర్చే సత్తా ఉంది. అయితే ఇందుకు కొంత మేర పునరుత్పాదక ఇంధన ఆస్తులను విక్రయించాల్సి వస్తుంది. లేదంటే ప్రస్తుత పెట్టుబడుదార్ల నుంచి తాజా మూలధనం తెచ్చుకోవడం లేదా కొన్ని ప్రాజెక్టులను రద్దు చేసుకోవడం లేదా కొత్త వాటి బిడ్డింగ్‌కు వెళ్లకపోవడం ద్వారా బకాయిలు తీర్చేయొచ్చని తెలిపింది. అయితే రుణాలను తీర్చడంతో పాటు ప్రాజెక్టులకు నిధులను సమకూర్చుకునే సామర్థ్యంపై వస్తున్న ప్రశ్నలన్నీ 'ఊహాజనితమేన'ని గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు. అదానీ గ్రూప్ ప్రతిపాదించిన 50 బిలియన్ డాలర్ల హరిత హైడ్రోజన్ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టే ముందు స్వతంత్ర ఆడిట్ ఫలితాలు వచ్చేంత వరకు వేచిచూస్తామని గత వారం ఫ్రెంచ్ చమురు దిగ్గజం టోటల్ ఎనర్జీస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ కంపెనీల రేటింగ్ అంచనాలను 'స్థిరత్వం' నుంచి 'ప్రతి కూలం'కు గతవారం మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ తగ్గించిన విషయమూ విదితమే. మరో వైపు, తన సూచీల్లో అదానీ షేర్ల వెయిటేజీని తగ్గించబోతున్నట్లు ఎమ్ఎస్‌సీఐ పేర్కొంది. అదానీ గ్రూప్ సంక్షోభానికి సంబంధించిన అంశాలను దేశంలోని నియంత్రణ సంస్థలు చూసుకుంటాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## సవరించిన కొత్త పన్ను విధానంతో
# ఎంతమందికి ప్రయోజనం?




బడ్జెట్ 2023లో కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికి ప్రాథమికంగా పన్ను (వర్తించని) పరిమితిని రూ.3 లక్షలకు, ట్యాక్స్ రిబేట్‌ను రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్ ప్రకటించారు. అంటే వార్షికాదాయం రూ.7 లక్షల వరకు ఉన్న వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, మదింపు 2024-25కు సంబంధించి రిటర్నులు దాఖలు కోసం కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటే.. ఎటువంటి పన్నూ చెల్లించనవసరం లేదు. అంతేకాకుండా వేతనాలు, పెన్షన్ కేటగిరిలోని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు కొత్త పన్ను విధానంలో రూ.50 వేల స్టాండర్డ్ డిడక్షన్‌ను అనుమతించారు. అంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.7.50 లక్షలు సంపాదిస్తున్నవారి పన్ను చెల్లింపు జీరో అవుతుంది. దీనివల్ల ఎంతమంది పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలుగుతుందో చూద్దాం.. ఫిబ్రవరి 13న ప్రభుత్వం లోక్‌సభలో వివరించిన డేటా ప్రకారం మదింపు సంవత్సరం 2021-22లో రూ.5 లక్షల వరకు వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు 4.10 కోట్లు, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల మధ్య వార్షిక ఆదాయాన్ని నివేదించిన వారు 1.40 కోట్ల మంది ఉన్నవారు. ఏవై 2021-22కు సంబంధించి 6.30 కోట్లకు పైగా రిటర్నులు దాఖలయ్యాయి. రూ.0-7 లక్షల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులకు సంబంధించి కచ్చితమైన సంఖ్యను ప్రభుత్వం తెలియజేయనప్పటికీ.. %ూ% 2024-25కు సంబంధించి రూ.7 లక్షల మధ్య ఆదాయం ఉన్న.. 4 కోట్ల మందికి పైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతోంది. ఆదాయపు పన్ను రిటర్నుల ఫైలింగ్ వెబ్‌సైట్ తాజా సమాచారం ప్రకారం. 2022-23కు సంబంధించి 7,54,79,837 పన్ను రిటర్న్లు దాఖలయ్యాయి. వీటిలో 7.19 కోట్లకు పైగా ఐటీఆర్‌లు ధ్రువీకరించారు. 2023 ఫిబ్రవరి 12 నాటికి 6.96 కోట్ల రిటర్న్లు ప్రాసెస్ చేశారు.

# బఖ్ముత్ శివార్లలో భీకర పోరు..
# రష్యన్ సేనల పురోగతి!



కీవ్: ఉక్రెయిన పై రష్యా సైనిక చర్య ప్రారంభించి ఏడాది సమీపిస్తోన్న వేళ.. కీలకమైన బఖ్ముత నగరాన్ని కైవసం చేసుకునే దిశగా మాస్కో పురోగతి సాధిస్తోంది. ఈ క్రమంలోనే బఖ్ముత్ శివార్లలో ఇరుపక్షాల మధ్య భీకర పోరు సాగుతోందని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం తాజాగా వెల్లడించింది. గత 24 గంటల వ్యవధిలో దాదాపు ఐదుగురు మృతి చెందారని, పదుల సంఖ్యలో గాయపడ్డారని తెలిపింది. బఖ్ముత్ ఉత్తర శివారు ప్రాంతమైన పారాస్కోవివ్కాలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని పేర్కొంది. రష్యా బలగాలు భారీ దాడులతో ఆ ప్రాంతంలో దూసుకెళ్తోన్నాయని చెప్పింది. సమీపంలోని బొగ్గు గనులకు ప్రసిద్ధమైన వుహ్లెడార్ పట్టణంలోనూ ఇదే పరిస్థితి అని తెలిపింది. ఈ పట్టణం రష్యా హస్తగతమైతే దొనెట్స్క్ ప్రాంతమంతా దాని అదుపులోకి వస్తుంది. గత 24 గంటల్లో దొనెట్స్క్ ప్రాంతంలోని 12కుపైగా నగరాలు, గ్రామాలపై దాడులు జరిగాయని స్థానిక గవర్నర్ పావ్లో కిరిలెంకో తెలిపారు. శాంతియుత నగరాలపై దాడులకు రష్యా మరిన్ని బలగాలను కూడగట్టిం దని ఆరోపించారు. లుహాన్స్క్‌లోని 'క్రెమిన్నా' నగరం సమీపంలో రష్యన్ దళాలు వెనక్కి తగ్గాయని అక్కడి గవర్నర్ సెర్హి హైదై వెల్లడించారు. మాస్కో బలగాలు ప్రధానంగా డాన్‌బాస్ ప్రాంతంపై దృష్టి సారించినప్పటికీ.. దక్షిణ ఉక్రెయిన్‌లోని జపోరిజియా, లుహాన్స్క్ ప్రాంతాల శివార్లలోనూ తమ స్థావరాలను బలోపేతం చేసుకుంటున్నాయని బ్రిటన్ రక్షణ శాఖ పేర్కొంది. మరోవైపు.. రష్యా రెండో విడత సైనిక సమీకరణకు చర్యలు చేపడుతోందన్న వార్తలను క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఖండించారు. ఇదిలా ఉండగా.. సైనిక చర్యకు ఫిబ్రవరి 24 నా టికి ఏడాది పూర్తవుతోన్న నేపథ్యంలో రష్యా మరిన్ని భీకర దాడులకు సిద్ధమవుతోందని ఉక్రెయిన్ ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే.

# మా గగనతలంలోనూ
# అమెరికా బెలూన్లు.. : డ్రాగన్



బీజింగ్: అమెరికా గగనతలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రాగన్ స్పందిస్తూ.. అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్ల (%ాజూఎ ధీుశ్రీశ్రీశీఅం%)ను పంపిందని ఆరోపించింది. "ఇతర దేశాల గగనతలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశించడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పది సార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి" అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొరబాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా.. "ఆ ఘటనల్లో మేంచాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం" అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటీ? ఎందుకు పంపించారన్న వివరా లను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కన్పించిన భారీ నిఘా బెలూన ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ 'ఎయిర్‌షిప్'ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం.. దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధన లకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే, ఈ బెలూన్‌ను కూల్చివేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతాలను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.

# కాటేస్తున్న కాలం చెల్లిన బస్సులు


హైద్రాబాద్:కాలం చెల్లిన సిటీబస్సులు వెదజల్లే కాలుష్యంతో నగరవాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నగరంలోని 28 డిపోల్లోని 3850 బస్సులు రోజుకు 13 లక్షల కిలో మీటర్లు తిరుగుతూ సుమారు 38 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. అయితే వాటిలో కాలం చెల్లిన బస్సులను తొలగించక పోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయి.ఢిల్లీలో పెరిగిపోతున్న కాలుష్యాన్ని ఉదాహరణగా తీసుకుని చెన్నై,బెంగుళూరు ప్రాంతాల్లో ఆయా రాష్ట్రాల రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.పొరుగున ఉన్న చెన్నై రోడ్డు రవాణాశాఖ నాలుగు సంవత్సరాలు పాటు నగరంలో బస్సులను తిప్పి అనంతరం వాటిని జిల్లాలకు తరలిస్తున్నాయి. అదే విధంగా బెంగుళూరులో ఐదు సంవత్సరాల పాటు ప్రయాణికులకు సేవలు అందించిన బస్సులను నిలిపివేస్తున్నారు.ఈ విధంగా ఆయా రాజధాని నగరాల్లో కాలుష్యాన్ని తగ్గించే కార్యక్రమంలో భాగంగా వాటి స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ఆయా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలకు ప్రభుత్వాలు సహయ సహకారాలను అందిస్తుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంతో నగర ప్రజలు కాలుష్యం బారిన పడక తప్పడం లేదు. నగరంలో తిరుగుతున్న కాలం చెల్లిన బస్సుల కారణంగా నగరం కాలుష్యం కోరల్లో చిక్కుకుంటోందని కాలుష్య నియంత్రణ మండలి కూడా ఎప్పుడో హెచ్చరించింది. ఈ నేపథ్యంలో బస్సుల వినియోగ కాలంలో 15 సంవత్సరాలు దాటినా లేదా 13 లక్షల కిలో మీటర్లు తిరిగినా సంబంధిత బస్సుల సేవలను ఆపివేయాలనే నిబంధన ఆర్టిసి గతంలోనే విధించింది.నగర కాలుష్యాన్ని తగ్గించే కార్యక్రమ ంలో భాంగంగా గ్రేటర్ ఆర్టీసీలో సీఎన్జీ బస్సుల సంఖ్య పెంచేందుకు కాలుష్య నియంత్రణ మండలి కృషి చేస్తోంది. పాత డీజిల్ బస్సులను సీఎన్జీగా మార్చి ఇవ్వడానికి అవసరం అయ్యే కిట్లను అందిచేందుకు ముందుకు వచ్చింది. సుమారు ఒకొక్క కిట్టు రూ.13.5 లక్షల వ్యయం అవుతుంది. ఈ కిట్లను 25 బస్సులకు అమర్చేందుకు సుముఖత చూపింది.సుమారు రూ.3.75 కోట్ల రుణాన్ని ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మేరకు ఆర్టీసీ అధికారులతో జరిగిన సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు. కనీసం 10 శాతం బస్సులైన మార్చాలని సిఎన్జీ బస్సులుగా మార్చాలని పీసీబీ కొద్దికాలంగా ప్రయత్నిస్తున్నా సాధ్యం కావడం లేదు. వాయు కాలుష్యం తగ్గించేందుకు దేశ రాజధాని ఢిల్లీలో ఆర్టీసీ బస్సులను పూర్తి సీఎన్జీ మార్చాలని నిర్ణయించి అమలు చేసి చూపించారు.రోజు రోజుకు నగరం విస్తరిస్తూ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటున్నా పూర్తి స్థాయిలో కాక పోయినా కనీస సంఖ్యలో కూడా సీఎన్జీ వైపు అడుగులు వేయలేక పోతున్నారు. నగర వ్యాప్తంగా 29 డిపోలు వుంటే కేవలం హాకంపేట, అన్ని డిపోల్లో చేపట్టడానికి సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టే సాధ్యడటం లేదని అధికారులు తెలిపారు. మూడు చోట్ల ఏర్పాటు చేసిన నేపథ్యంలో మేడ్చెల్లో మాత్రమే గ్యాస్ స్టోరేజ్ ఏర్పాటు చేశారని మిగిలిన రెండు చోట్ల విడివిడిగా సిలెండర్ల ద్వారాతీసుకు వచ్చి బస్సులకు నింపుతున్నారు.

# ప్రధాని అలా అనుకుంటున్నారు..
# కానీ ప్రజలు అలా అనుకోవడం లేదు': స్టాలిన్



చెన్నై: ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ నే స్వయంగా అంగీకరించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన ఆరోపించారు. ఇటీవల పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఆయన ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకూ బదులివ్వకుండా ప్రధాని అద్భుతంగా ప్రసంగించారంటూ స్టాలిన్ ఎద్దేవా చేశారు. "గత కొంతకాలంగా మోదీ , భాజపా ప్రభుత్వంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. వాటి గురించి ప్రధాని నుంచి స్పందనా లేకపోవడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బీబీసీ డాక్యుమెంటరీ, అదానీ గ్రూప్ వివాదాలపై ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ప్రజల విశ్వాసమే తనకు సురక్షా కవచం అని ప్రధాని చెప్పారు. కానీ ప్రజలు అలా అనుకోవడం లేదు" అని స్టాలిన్ విమర్శించారు. ఇక, ప్రతిపక్షాలను ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) ఏకం చేస్తోందన్న ప్రధాని వ్యాఖ్యలపై స్టాలిన్ స్పందిస్తూ.. మోదీపై ఘాటు విమర్శలు చేశారు. "ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నామని ప్రధాని మోదీనే తొలిసారి పార్లమెంట్‌లో అంగీకరించారు. ఇలాంటి రాజకీయ సిద్ధాంతాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.. దేశానికి ఎలాంటి మేలు చేయవు" అని స్టాలిన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ప్రసంగంలోని కొన్ని పదాలను రికార్డుల నుంచి తొలగించడం గురించి కూడా స్టాలిన్ స్పందించారు. రికార్డుల నుంచి ఆ పదాలను తీసేసినంత మాత్రాన.. ప్రజల ఆలోచనల్లో నుంచి వాటిని తుడిచేయలేరని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఇటీవల పార్లమెంట్‌లో ప్రసంగించిన ప్రధాని.. విపక్షాలపై ప్రతిదాడి చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికి ఈ రోజు విపక్ష నేతలంతా ఏకతాటికి వచ్చారు. ఎన్నికల్లో ఓటములు ఇలాంటి వారందర్నీ ఏకం చేస్తాయని భావించాను. అది సాధ్యం కాలేదు. ఇప్పుడు ఈడీ కారణంగా అందరూ ఒక్కచోటుకు చేరారు. అందుకు ఈడీ కి వారు ధన్యవాదాలు తెలపాలి. ఓటర్లు చేయలేని పనిని ఈడీ చేసి చూపింది" అని మోదీ దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలపై స్టాలిన్ తాజాగా స్పందించారు.

# కెనడాలో మరో వస్తువును కూల్చిన అమెరికా




వాషింగ్టన్: అమెరికా సమీపంలో కెనడా గగనతలంలో ఎగురుతును మరో అనుమానస్పద వస్తువును అమెరికా యుద్ధ విమానం కూల్చివేసింది.గత రెండు రోజుల్లో ఇది రెండో ఘటన కావడం విశేషం. కెనడా ప్రధానిజస్టిన్ ట్రూడో ఆమోదం మేరకే తాము ఈ నిర్ణయం తీసుకునుట్లు అమెరికా అధ్యక్ష భవన్ వైట్‌హౌస్ ప్రకటించింది. ఉత్తర అలాస్కా తీరప్రాంత గగనతలంలోఎగురుతును గుర్తుతెలియనివస్తువును కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అధ్యక్షులు జో బైడెన్ ఆదేశానుసారం ఈ చర్యను చేపట్టినట్లుతెలిపింది. యుకోన్‌లోనికెనడా సేనలుకూలిన వస్తువు శకలాలను సేకరించి విశ్లేషించనునుట్లు ట్రూడో వెల్లడించారు. ఈ అంశంపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షులు, రక్షణశాఖతో సంప్రదింపులు జరుపుతునుట్లు తెలిపారు. మరోవైపు చైనా నిఘా బెలూన్ ఘటనకు స్పందనగా అమెరికా పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఆ దేశానికి చెందిన ఆరు సంస్థలను నిషేధిత జాబితాలో చేరుస్తునుట్లు ప్రకటించింది.

# తుఫాను వల్ల న్యూజిలాండ్‌లో ఎమర్జెన్సీ



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్‌లో ఉష్ణమండల తుఫాను వల్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ తుఫానుతో వరదలు పోటెత్తడంతో న్యూజిలాండ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించింది. 'న్యూజిలాండ్‌లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడుతున్నది. ఈ కారణంగా పదివేల ఇళ్లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో దేశవ్యాప్తంగా ఎమర్జెనీ విధించాము' అని అత్యవసర నిర్వహణా మంత్రి కీరన్ మెక్ అనుల్టీ తెలిపారు. అయితే ఈ అనుకోని తుఫాను వల్ల ఉత్తర ద్వీపంపై బాగా ప్రభావం చూపుతుందని, ఇది న్యూజిలాండ్‌వాసులకు అతిపెద్ద విపత్తు అని మంత్రి కీరన్ మెక్ అనుల్టీ పేర్కొన్నారు. తుఫాను ఎమర్జెనీ సేవలకు కూడా ఆటంకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. న్యూజిలాండ్ అతిపెద్ద నగరమైన ఆక్లాండ్‌కు సమీపంలో ఉన్న కొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. కొండచరియలు విరిగిపడ్డాయి. అ లాగే న్యూజిలాండ్‌లో ఓ ఇల్లు కూలిపోయిన ప్రాంతానికి వెళ్లిన ఎమర్జెన్సీ సర్వీసెస్, అగ్నిమాపక సిబ్బందిలో ఒకరు తప్పిపోయారని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని మంత్రి కీరన్ మెక్ తెలిపారు. 'ఈ తుఫాను వల్ల ఉత్తర ద్వీపకల్పంలో అత్యవసర సేవలందించడానికి కూడా ఇబ్బంది ఉంది. అక్కడ అత్యవసర సేవలను కూడా అందించలేకపోతున్నామని' ఫైర్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కెర్రీ గ్రెగోరీ అన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల ఎయిర్‌సర్వీసెస్ విమానాలను నిలిపివేసింది. మంగళవారం వాతావరణం అనుకూలంగా ఉంటే.. కొన్ని విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యే అవకాశమున్నట్లు ఎయిర్ న్యూజిలాండ్ వెల్లడించింది. కాగా, న్యూజిలాండ్‌లో అత్యవసర పరిస్థితిని విధించడం ఇది మూడోసారి. 2019లో క్రిస్ట్‌చర్చ్‌పై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు, 2020లో కోవిడ్ కారణంగా న్యూజిలాండ్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధిం చింది. తాజాగా తుఫాను వల్ల ఇప్పుడు అత్యవసర పరిస్థితిని విధించింది.

# మిచిగాన్ యూనివర్సిటీలో కాల్పులు.. ముగ్గురి మృతి




వాషింగ్టన్: అగ్రరాజం అమెరికా మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. ఈస్ట్ లాన్సింగ్‌లోని మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ ప్రధాన క్యాంపస్‌లోకి ఓ ఆగంతకుడు ప్రవేశించి విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు.

ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం దుండగుడు యూనివ ర్సిటీలోకి చొరబడ్డా డు. క్యాంపస్‌లోని రెండు భవనాల వద్ద కాల్పులకు తెగబడ్డాడు. దీంతో భయాందోళనకు గురైన విద్యార్థులు, సిబ్బంది వెంటనే గదుల్లోకి పారిపో యారు. కాల్పుల అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు యూనివర్సిటీ సిబ్బంది వెల్లడించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మరణించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించారు. మరో పది మంది వరకు గాయపడినట్లు తెలుస్తోం ది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అమెరికాలో అతిపెద్ద ఉన్నత విద్యాసంస్థల్లో మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ ఒకటి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**